Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 20] AMARAVATI, THURSDAY, 23rd MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2023.

## L. A. Bill No. 20 of 2023

**A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955 AND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. This Act may be called the Andhra Pradesh Municipal Laws (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall be deemed to have come into force from such date as the government may, by notification in the official Gazette, appoint.

2. In the Municipal Corporations Act, 1955,-

(1) in section 2, for Clause (28), the following clause shall be substituted, namely,- Amendment of Section 2. Act No.II of 1956.

" (28) 'Land' - agricultural and non- agricultural including land, which has a building thereon and which is being built upon or is built upon or covered with water, benefits to arise out of land, things attached to the earth or permanently fastened to anything

attached to the earth and rights created by legislative enactment over any street.".

Insertion of New Section 207-A.

(2) after section 207, the following new section shall be inserted, namely, -

**"207-A (1)** Government shall cause to survey the land including Government lands situated in the Municipal Corporations in the manner prescribed in A.P. Survey & Boundaries Act, 1923 and the rules framed thereunder as amended from time to time.

Act No. VIII of 1923.

**Explanation:** The term 'government land' shall be assigned the same meaning as provided for in the A.P. Survey & Boundaries Act, 1923.

(2) The Government shall also cause to issue certificate of ownership for the owners of lands situated in the Municipal Corporations, in the manner prescribed in Andhra Pradesh Record of Rights in Land Act, 1971 as amended from time to time.".

Amendment of Section 2.

**3.** In the Andhra Pradesh Municipalities Act, 1965,-

Act No 6 of 1965.

(1) in Section 2, after clause (19), the following shall be inserted, namely, -

" (19-a) 'Land' agricultural and non-agricultural including land, which has a building thereon.".

Insertion of New Section 93-A.

(2) after section 93, the following new section shall be inserted, namely, -

Act No.VIII of 1923.

**"93-A (1).** Government shall cause to survey the land including Government lands situated in the Municipality / Nagarapanchayat in the manner prescribed in Andhra Pradesh Survey & Boundaries Act, 1923 and the rules framed thereunder as amended from time to time.

**Explanation:** The term 'government land' shall be assigned the same meaning as provided for in the Andhra Pradesh Survey & Boundaries Act, 1923.

(2) Government shall also cause to issue Certificate of Ownership for the owners of lands, situated in the Municipality /Nagarapanchayat in the manner prescribed in Andhra Pradesh Record of Rights in Land Act, 1971, as amended from time to time.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh has taken a decision to conduct a comprehensive Re survey of Lands assumes significance as the last such exercise dates back to almost a century. This prestigious flagship programme is named as YSR Jagananna Shaswata Bhu Hakku mariyu Bhu Raksha Pathakam under "Suparipalana" and decided to conduct the resurvey of the entire State by using latest technologies available. The resurvey project includes properties in urban areas apart from Rural Areas. The ultimate goal of the resurvey is to create a database of all immovable properties that serves as a conclusive record of titles.

All the Urban Lands in Nagarapachayats, Municipalities & Municipal Corporations will be covered under this Resurvey. The purpose of this Resurvey is to streamline properties of households/lands and to confer ownership and reduce property related disputes and legal issues in the Urban Areas,

The ultimate goal of the resurvey is to generate the following records in a transparent manner by using latest technologies:

a. Digitized Land Parcel Maps for all the Properties.

b. Land Title card to all the Owners of the Properties.

c. New Digital Revenue and Survey Record to all the land parcels.

Under this Programme the land survey is to be conducted for the total urban land area of about 3345.93 Sq. Kms consisting of 10 lakh open plots and 40 lakh property assessments covering a population of around 1.5 crores.

With a view to secure the records & rights of the Property Owners, Government of Andhra Pradesh took up this survey in such a way that no one can tamper them at a later date. The security features will be fool-proof and the Land Title will be provided to all the landowners. A land titling card, consisting of a unique identification number, (Generated using Continuous Operating Reference Stations CORS Network) measurements of the property, name of the owner along with the photo, Property Tax Assessment Number and total extent etc, will be given to the owner after the survey. Digitized cadastral maps are being, prepared after the completion of the survey. Survey stones are installed once the marking of land is completed. Digitized property register and title register

and a register for complaints is also made available at the Ward Secretariats.

Objects & Reasons for the Re-survey is as follows, -

Though the rural land titles can be established to certain extent by way of kasra, pahanies and adangals etc., there is no system established in urban areas to register or know the titles of the lands.

In the present system, there have been instances of duplicate claims to property through forged wills, duplicate power of attorneys, false registrations claiming ownership.

A land title guaranteed by the State provides a conclusive proof of title to ownership of property, which provides the land boundaries based on actual ground surveys and certifies it. It reduces scope of litigation and civil disputes. It reduces land encroachments, more particularly public lands, facilitates urban planning and improves good governance and tax administration by ULBs and State..

There is an immediate need to establish a system for recording property rights in urban lands which shall maintain accuracy and updated cadastral maps and to enable easy trading in the rights through an effective registration system as the urban land is relatively of high value and is also basic input for the physical and economic development.

This highlights the need for a comprehensive Land and Property Titling System and better management of land records, optimally using developments in technology, which can irreversibly end the presumptive nature of the current system of recording and proving rights over lands and property.

To achieve the above objects, there is every need to amend the Municipal Laws, enabling the ULBs to take up the Re-survey work with the assistance of the Survey, Settlement and Land Records Department and Revenue Department.

The bill seeks to give effect to the above decision.

**Dr. AUDUIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL
ADMINISTRATION & URBAN
DEVELOPMENT, GRAM/WARD VOLUNTEERS
AND VILLAGE/WARD SECRETARIATS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1, 2 and 3 of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure

**Dr. AUDUIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL
ADMINISTRATION & URBAN
DEVELOPMENT, GRAM/WARD VOLUNTEERS
AND VILLAGE/WARD SECRETARIATS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDUIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL
ADMINISTRATION & URBAN
DEVELOPMENT, GRAM/WARD
VOLUNTEERS AND VILLAGE/WARD
SECRETARIATS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2023, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 20వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిక గెజెటులో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

1956లోని IIవ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లో,-

(1) 2వ పరిచ్ఛేదములో ఖండము (28)నకు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(28) 'భూమి' - వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూమితో సహా పైన భవనాన్ని కలిగి ఉండినట్టి మరియు దానిపై భవనాన్ని నిర్మించుతూ ఉండినట్టి లేక దానిపై భవనం నిర్మించబడి ఉండినట్టి లేదా నీటితో కప్పబడి ఉండినట్టి, సదరు భూమి నుండి ప్రాప్తించునట్టి ప్రయోజనములు, భూమికి అనుబంధించబడినట్టి లేక భూమికి అనుబంధించబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడిన వస్తువులు మరియు ఏదేని వీధిపై శాసనము చేయుట ద్వారా సృష్టించబడిన హక్కులను కలిగినటువంటిది.".

(2) 207వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

కొత్త పరిచ్ఛేదము 207-ఏను చేర్చుట.

"207-ఏ(1). ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 మరియు ఆయా సమయములలో సవరించినట్లుగా దాని క్రింద రూపొందించబడిన నియమములలో విహితపరచిన రీతిలో పురపాలక కార్పొరేషన్లలో ఉన్న ప్రభుత్వ భూములతో సహా భూమిని సర్వే చేయించవలెను.

1923లోని VIIIవ చట్టము.

విశదీకరణ: 'ప్రభుత్వ భూమి' అను పదము, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లో పొందుపరచినట్లుగా అదే అర్థమును ఒసగబడవలెను.

(2) ప్రభుత్వము, ఆయా సమయములలో సవరించబడినట్టి, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు చట్టము, 1971లో విహితపరచిన రీతిలో పురపాలక కార్పొరేషన్లలో ఉన్న భూముల యజమానులకు యాజమాన్య ధ్రువపత్రమును కూడా జారీ చేయించవలెను.".

2వ పరిచ్ఛేదమునకు సవరణ.
1965లోని 6వ చట్టము.

3. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో,-

(1) 2వ పరిచ్ఛేదములో ఖండము (19) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(19-ఎ) 'భూమి' పైన భవనమును కలిగియుండి వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూమితో సహా.".

(2) 93వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

కొత్త పరిచ్ఛేదము 93-ఏను చొప్పించుట.
1923లోని VIIIవ చట్టము.

"93-ఏ(1). ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 మరియు ఆయా సమయములలో సవరించబడినట్లుగా దాని క్రింద రూపొందించబడిన నియమములలో విహితపరచిన రీతిలో పురపాలిక/నగర పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూములతో సహా భూమిని సర్వే చేయించవలెను.

విశదీకరణ : 'ప్రభుత్వ భూమి' అను పదము, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లో పొందుపరచినట్లుగా అదే అర్థమును ఒసగబడవలెను.

(2) ప్రభుత్వము, ఆయా సమయములలో సవరించబడినట్టి, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు చట్టము, 1971లో విహితపరచిన రీతిలో పురపాలిక/నగర పంచాయతీలో ఉన్న భూముల యజమానులకు యాజమాన్య ధ్రువపత్రమును కూడా జారీ చేయించవలెను.".

## ఉద్దేశాలు – కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రాధాన్యత వహించే ఒక సమగ్రమైన భూముల రీసర్వేను నిర్వహించాలని నిర్ణయించింది. ఎందుకంటే, అట్టి ప్రక్రియ దాదాపు ఒక శతాబ్దం క్రింద జరిగింది. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రధాన కార్యక్రమానికి "సుపరిపాలన" క్రింద 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం' అని పేరు పెట్టడం జరిగింది మరియు లభ్యంగా ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానములను ఉపయోగించుట ద్వారా యావత్తు రాష్ట్రంలో రీసర్వే నిర్వహించాలని నిర్ణయించడమయింది. ఈ రీసర్వే ప్రాజెక్టులో గ్రామీణ ప్రాంతాలే కాకుండా పట్టణ ప్రాంతాలలోని ఆస్తులు చేరి ఉంటాయి. అన్ని స్థిరాస్తుల డేటాబేస్‌ను ఏర్పాటు చేయుట ఈ రీసర్వే యొక్క అంతిమ లక్ష్యం. ఇది నిశ్చాయకమైన హక్కుల రికార్డుగా ఉపయోగపడుతుంది.

నగర పంచాయతీలు, పురపాలికలు మరియు పురపాలక కార్పొరేషన్లలోని అన్ని పట్టణ భూములు ఈ రీసర్వే క్రిందకు వస్తాయి. ఈ రీసర్వే ఉద్దేశం ఏమిటంటే, కుటుంబాలు/భూములకు చెందిన ఆస్తులను క్రమబద్ధం చేయడం, యాజమాన్యతను కల్పించడం మరియు పట్టణ ప్రాంతాలలో ఆస్తి సంబంధిత తగాదాలను మరియు న్యాయపరమైన వివాదాంశాలను తగ్గించడం.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానములను ఉపయోగించుట ద్వారా పారదర్శకమైన రీతిలో ఈ క్రింది రికార్డులను ఏర్పాటు చేయుట ఈ రీసర్వే యొక్క అంతిమ లక్ష్యం.

ఎ. అన్ని ఆస్తుల కొరకు డిజిటైజ్డ్ భూపార్సెల్ మ్యాపులు.

బి. ఆస్తుల యజమానులందరికి భూహక్కు కార్డు.

సి. అన్ని భూ పార్సెల్స్‌కు కొత్త డిజిటల్ రెవెన్యూ మరియు సర్వే రికార్డు.

ఈ కార్యక్రమము క్రింద రమారమి 1.5 కోట్ల జనాభాకు వర్తించే 10 లక్షల బహిరంగ ప్లాట్లతో కూడి ఉన్న దాదాపు 3345.93 చ.కి.మీల మొత్తం పట్టణ భూ ప్రాంతం మరియు 40 లక్షల ఆస్తి మదింపుల కొరకు భూ సర్వేను నిర్వహించవలసి ఉంది.

ఆస్తి యజమానుల రికార్డులను మరియు హక్కులను పదిలపరచే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, తదుపరి తేదీన వాటిని ఎవరూ అక్రమంగా మార్పు చేయలేని విధంగా ఈ సర్వేను చేపట్టింది. భద్రతా లక్షణాలు పూర్తి రుజువుగా ఉంటాయి మరియు భూ యజమానులందరికీ భూ హక్కును కల్పించడమవుతుంది. సర్వే తరువాత, విశిష్ట గుర్తింపు సంఖ్య, (నిరంతర నిర్వహణా నిర్దేశ స్టేషన్లను సిఓఆర్ఎస్ వ్యవస్థను ఉపయోగించి సృష్టించినది), ఆస్తి కొలతలు, ఫోటోతో పాటు యజమాని పేరు, ఆస్తి పన్ను మదింపు సంఖ్య మరియు మొత్తం విస్తీర్ణం మొదలగు వాటిని కలిగివున్న ఒక భూ హక్కును కల్పించే కార్డును యజమానికి ఇవ్వడం జరుగుతుంది. సర్వే పూర్తయిన తదుపరి డిజిటైజ్డ్ అయిన భూముల మ్యాపులను తయారు చేయడమవుతుంది. భూమికి గుర్తుపెట్టడం పూర్తయిన తరువాత సర్వే రాళ్ళను పాతడం జరుగుతుంది. డిజిటైజ్డ్ చేసిన ఆస్తి రిజిస్టరు మరియు హక్కు రిజిస్టరు మరియు ఫిర్యాదుల రిజిస్టరును కూడా వార్డు సచివాలయములలో లభ్యంగా ఉంచడమవుతుంది.

రీసర్వే ఉద్దేశాలు మరియు కారణాలు క్రింది విధంగా ఉన్నాయి.

కస్రా, పహాణీలు మరియు అడంగళ్ళు మొదలగువాటి ద్వారా కొంత మేరకు గ్రామీణ భూహక్కులను నిరూపించగలిగినప్పటికీ, భూ హక్కులను రిజిస్టరు చేయడానికి లేదా తెలుసుకోవడానికి పట్టణ ప్రాంతాలలో ఎటువంటి వ్యవస్థ ఏర్పడలేదు.

ప్రస్తుత విధానంలో, యాజమాన్యతను క్లెయిము చేస్తూ దొంగ సంతకం చేసిన వీలునామాలు, నకిలీ పవరు పట్టాలు; తప్పుడు రిజిస్ట్రేషన్ల ద్వారా ఆస్తికి నకిలీ క్లెయిములు చేసిన సందర్భాలున్నాయి.

రాష్ట్రము హామీ ఇచ్చిన భూహక్కు ఆస్తి యాజమాన్యతకు హక్కు యొక్క నిశ్చయాత్మకమైన రుజువును అందిస్తుంది. ఇది వాస్తవ భూ సర్వేలపై ఆధారపడి భూ సరిహద్దులను ఏర్పాటు చేస్తుంది మరియు దానిని ధ్రువీకరిస్తుంది. అది వ్యాజ్యాన్ని మరియు సివిలు తగాదాల అవకాశాన్ని తగ్గిస్తుంది. అది, మరీ ముఖ్యంగా పబ్లిక్ భూముల భూ దురాక్రమణలను తగ్గిస్తుంది. పట్టణ ప్రణాళికా రచనకు వీలు కల్పిస్తుంది మరియు సుపరిపాలనను మరియు యుఎల్‌బిల ద్వారా రాష్ట్ర పన్ను పాలనను మెరుగుపరుస్తుంది.

తాజాపరచిన భూ మ్యాపుల ఖచ్చితత్వాన్ని నిర్వహించవలసిన పట్టణ భూములలో ఆస్తి హక్కులను రికార్డు చేయుట కొరకు ఒక వ్యవస్థను స్థాపించడానికి మరియు పట్టణ భూమి సాపేక్షంగా అధిక విలువను కలిగివుండుట వలన మరియు భౌతిక, ఆర్థికాభివృద్ధి కోసం అది మౌలిక ఇన్‌పుట్ అయినందున ఒక సమర్థవంతమైన రిజిస్ట్రేషను ద్వారా హక్కులలో సులభతర వ్యాపారానికి వీలు కల్పించుటకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయుటకు తక్షణ అవసరం ఉన్నది.

సాంకేతిక పరిజ్ఞానంలోని అభివృద్ధిని పూర్తిగా ఉపయోగించుకొని, సమగ్ర భూమి మరియు ఆస్తి హక్కును కల్పించే వ్యవస్థ కొరకు మరియు భూ రికార్డుల మెరుగైన నిర్వహణ కొరకు గల అవసరాన్ని ఇది నొక్కి చెప్తుంది. ఇది, భూములు మరియు ఆస్తిపై హక్కులను రికార్డు చేయునట్టి మరియు రుజువు చేయునట్టి ప్రస్తుత వ్యవస్థ పురోభావ్య స్వభావాన్ని తిప్పివేయుటకు వీలుగాని విధంగా సమాప్తి చేస్తుంది.

పై లక్ష్యాలను సాధించుటకుగాను, సర్వే, పరిష్కారము మరియు భూ రికార్డుల శాఖ మరియు రెవెన్యూ శాఖ సహాయంతో రీసర్వే పనిని చేపట్టడానికై యుఎల్‌బిలకు వీలుకల్పిస్తూ పురపాలక శాసనములను సవరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

డా॥ ఆదిమూలపు సురేష్
పురపాలక మరియు పట్టణాభివృద్ధి,
గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు
గ్రామ/వార్డు సచివాలయాలు శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1, 2 మరియు 3లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉందును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

డా॥ ఆదిమూలపు సురేష్
పురపాలక మరియు పట్టణాభివృద్ధి,
గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు
గ్రామ/వార్డు సచివాలయాలు శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**డా॥ ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు పట్టణాభివృద్ధి,
గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు
గ్రామ/వార్డు సచివాలయాలు శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.